విడిపత్రిక రూ౦-౧-౪

# గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౯ హైదరాబాదు దక్కను తారణ సం. |మార్గశిర బ. ౧౧ సోమవారము సంచిక ౯౦

## యుద్ధ పరిస్థితి

గ్రీసు దురంతాలు

[illegible]

జర్మను రంగం

[illegible]

... రంగం

[illegible] ... దక్షిణభాగములో అమెరికా వశములో ఉండిన కొన్ని విమానాశ్రయాలు అమెరికావారు వదలి తనుకకు జరిగినారు దక్షిణ మునుండి జపానుసైన్యము ఇండోచైనాను దాటి చీనాలోకి దాడివెడలినని వారు చీనా అమెరికా ...

[illegible] ... నేనుండిన దాటి జర్మనీలో వసులున్నారని జర్మనులు అనుకొంటున్నారు

## వైస్రాయి విందులో
## శ్రీ ప్రభువుగారి ఉపన్యాసము

హైదరాబాదు నగరానికి శుక్రవారం మధ్యాహ్నం తత్రభవానులగు (His Excellency) వైస్రాయి బహద్దరుగారు విజయంచేసిరి. ఆసందర్భములో ౧౦ డిసెంబరు నాడు వారికి ప్రభుత్వం విందు చేసిన సందర్భములో మ. ఘ. వ. నిజాంగారిట్లు ఉపన్యసించిరి

"తత్రభవానులగు లార్డువేవెల్ గారికిని వారి సతీమణిగార్కి స్వాగతం. తత్రభవానులు వైస్రాయి వర్గములో విఖ్యాతులు ... [illegible]

[illegible]

### తత్రభవానుల జవాబు

మ. ఘ. వ. నిజాం ప్రభువు గారిస్వాగతానికి జవాబిస్తూ తత్రభవాన్ వైస్రాయిగారిట్లన్నారు: మీ స్వాగతానికి చాలాకృతజ్ఞత. మీ యుద్ధసహాయానికి ఇదివరలోనే కృతజ్ఞత తెలుపుకొనియుంటిని. యుద్ధానంతర పునర్నిర్మాణానికి ఈసంస్థానం చేసే ప్రయత్నాలకు తోడ్పడుతారు. ఆహారసమస్య క్లిష్టమౌతున్నది మీరింకకొలతమున్న ఏర్పాట్లను అభినందిస్తున్నాను. మీ రాష్ట్రాదాయం పెరుగుతూపోతున్నందున సంతోషించినాను

యుద్ధానంతరం ఏమి మార్పులు జరుగునో వాటిసిగూర్చి చర్చించుటకిది సమయంకాదు. ముందు రానున్న ఇండియా రాజ్యాంగంలో దేశీసంస్థానాలు సరియగుస్థానము వహించవలెనంటే అవి నియమబద్ధములగు ప్రభుత్వాన్ని స్థాపించుకొవలసియుండును అట్టి స్థాపనలో హైదరాబాదు ముందులో ఉండవలెనని కోరుతాను. మీ ఆరోగ్యాభివృద్ధి కోరుతాను

### లేవీధాన్యం ధరలు

గతసం వత్సరపు లెవ్వి షాట్ ధాన్యాలకు ధరలు పెంచరాదని నిర్ణయించి హైదరాబాదు ప్రభుత్వము వారు నిర్ణయించిరి. ఏవేవిలు ఈసంవత్సరము కూడా వర్తించునని ప్రకటించుచున్నారు.

### వెండి బంగారు

[illegible]

## ఒరిస్సా తీరములో
## బాంబులు

పోయిన గురువారమునాడు జపానువారి రెండు విమానదళాలు హిందూస్థాన మందలి తూర్పు తీరమగు ఒరిస్సా తీరములో బాంబులువేసిపోయినవి తెల్లవారుకాలమున ఈపనిచేసిపోయినవి.

బాపులు నష్టాలు అయినవి కాని అవి లెక్కించమా లేవని అని మన మిలిటరీవారు ప్రకటించుచున్నారు.

## లేవీ ఇబ్బందులు
## తొలగించకుంటే
## ముంపు గుజరాతు సేద్యం
## సున్న

[illegible]

జాగీర్ల పోలీసు రద్దు

[illegible]

## ఆఖరువారము

మహాఘనత వహించిన నిజాంప్రభువ రేణ్యులు తమ దివ్యకరకమలములతో హైదరాబాదు చేతిపరిశ్రమల ప్రదర్శనమును ప్రారంభించినారు

ఘనతవహించిన బిరారు యువరాణిగారు

సాహెబ్జాదా నవాబ్ బసాలత్ జా బహదర్ గారు

ప్రధానామాత్యులవారు, ఇంకను బాబెహుకూమతు సభ్యులు హైదరాబాదు చేతిపరిశ్రమల ప్రదర్శనమును పరిశీలించినారు.

ఆనరబిల్ రెసిడెంటు బహదర్ గారుకూడ ప్రదర్శనమును చూచి ఆనందించినారు

హిజ్ ఎక్సలెన్సీ లార్డు వేవెల్ వైస్రాయిగారి ప్రోగ్రామునందు గూడ ఈ ప్రదర్శనమును చూచు అంశము ఇముడ్చబడియున్నది.

తాముగూడా ప్రదర్శనమును చూచినారా?
మాకు తెలియలేదని అనవద్దడి

### స్త్రీల ఆఖరు దినము

12 బహెమన్ 1354ఫ. శుక్రవారము

# గోలకొండపత్రిక

## తారణ సం మార్గశిర బ॥ ౧౧ సోమవారము

## ప్రజాపాఠశాలలు

ప్రజాపాఠశాలలను ఖాన్గీ బళ్ళు అని అంటారు. ఖాన్గీ బళ్లకు హైదరాబాదు రాష్ట్రములో ఇంకా మంచికాలం రాలేదు. ఇంచుమించు ౨౦ ఏండ్లనాడు హైదరాబాదు ప్రభుత్వమువారు ఖాన్గీబళ్ళు అనేటి విద్యాకేపై సర్కారు సెలవులేకుండా స్థాపించగూడదనే బ్రహ్మాస్త్రమును ప్రయోగించిరి. ప్రజలు ఆందోళనము చేయగా చేయగా రాజ్యాంగ సంస్కరణముల భిక్షపెట్టేకాలములో కాస్త సవరించినారు. మిడిలుస్కూళ్ళవరకు పాఠశాలలో స్థాపించుకొన వచ్చునుకాని ౧౫ దినాలలోగా విద్యాశాఖకు తెలుపుకోవలెను. హైస్కూళ్లను మాత్రము సర్కారీసెలవులేనిది స్థాపించగూడదు అని సవరించిరి,

సవరింపులకేమిగాని సవరించినా సవరించకపోయినా మొదటి యిబ్బందులం తొలగలేదనే చెప్పవలెను. మిడిల్ స్కూలువంటి ఒక చిన్న పాఠశాలను స్థాపించితే స్థాపించినవారు పడే అవస్థ యింతంతని చెప్పదరముగాదు. ఇంత అవస్థ యెందుకుపడవలెనని ప్రశ్నించుచున్నాము. నగరములో స్థాపించేబళ్ళకే కృత్యాద్యవస్థ కలిగించితే పల్లెలలోని పీక్కుతిప్పలు ఎవరడుగుతారు:

బడిపెట్టుకొన్న ౧౫ దినాలలోగా విద్యాశాఖకు తెలుపకోకుంటే నేరమే కదా. తెలిపితే యేమౌతుంది. మొదలు అది రిజిస్టరు అవుతుందట, భూములు ఇండ్లు రిజిస్టరీ చేసుకునేవారు తటాలున చేసుకొంటారు. ఈరిజిస్టరీ అట్లుకాదు. మొహతెమీం అనే అధికారిగారు స్థానాన్ని చూడవలెను. తన రిపోర్టును సదర్ మొహతెమీము కంపవలెను. మరొక అధికారికూడావచ్చి చూచిపోవలెను. ప్రతి చిన్న విషయములోకూడా ఈ అధికార్లు అవస్థలు పెట్టుతారు (పేషకీపుస్తకం (మజారియా) ప్రాప్తిపుస్తకం (మానూలా) విద్యార్థులచేర్పుకొన్నపుస్తకం(admission register) హాజరీపుస్తకం, ఇంకా మాట్లాడితే లెక్కలు పక్కలు అంతా ఉర్దూలో ఉండవలెను. అని దబాయిస్తారు. వ్రాతమూలకముగా కాకున్నా నోటిమాటలతోనైనా దబాయిస్తారు.

అన్నిభాషల పిల్లలను, అన్నిమతాల పిల్లలను అందు చేర్చుకోవలెను. అని అంటారు. ఎందుకయ్యా అని అడుగుతున్నాము. ప్రభుత్వమువారు ఒకే ఒక భాషలను నిర్బంధించి అందరి నెత్తినా రుద్దుతూ ప్రజాపాఠశాలలలో అన్నిభాషలవారిని చేర్చుకోమనుట యెందులకు. ప్రభుత్వపాఠశాలలో మా ల్కీభాషలు మురిగిపోతుంటే ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్రులు వేరే సమసాంతి బళ్ళను పెట్టుకొంటే అందు తమ భాషలకైనా ప్రాధాన్యముండరాదా? ఉండగూడదని నిర్బంధించితే మరెందుకు ఖాన్గీబళ్ళను స్థాపించవలెను. వాటి విశిష్టతయేమి? ఉర్దూను ప్రచారముచేయుటకు సర్కారీబళ్ళుంతనే ఉన్నవి, అదే పనిని ఖాన్గీబళ్ళు యెందుకుచేయవలెను? ఖాన్గీబళ్ళలో సర్కారీవిధానాన్ని అవలంబిస్తూ కాస తమ తమ మాతృభాష

గూడ నంపవలె అన్ని భాషలవారిని అందు చేర్చుకుంటే యెట్లు వీలుపడుతుంది

ఇన్ని యిబ్బందులకులోనై మొహతెమీం గారి ఆజ్ఞలను పాలించితే వారు వ్వను తిన్నగా రిజిస్టరు చేసుకొంటారు రిజిస్టరు చేసుకొంటే పని అయిపోయినట్లుకాదు. దానికి రికగి షకకావలెను రికగ్నిషన్ కాకుంటే మిడిల్‌లో చదివే పిల్లలను వేరేబళ్ళలో ప్యాసయితే ఎట్లు చేర్చుకొంటారు. రికగ్నిషను కనిష్ఠం స్థాపించిన ఆరునెలల లోపలనైనా దొరకవలెనా? ఎంతో "పైరవీ" కావలెను. అంతచేసినా సంవత్సరాంతము వరకు దొరికితే అదృష్టమే.

కావున ఖాన్గీబళ్ళలో మార్పులు చేసినామన్నమాటనేకానిఅవస్థ ఏమైనా తగ్గినదా?

మొన్నటి అయిదవ ప్రజావిద్యా మహాసభలో ప్రజాస్థాపిత పాఠశాలలకు అంగీకారము (Recognition) ఇచ్చుటలో లేనిపోని యిబ్బందులు కల్పించుచున్నారని తీర్మానించినారు. పైనయిబ్బందులు కొన్నింటిని నిరూపించినాము- ఇంకా అనుభవించినవారి అనుభవములో ఎన్నికలవోయేమో? పై మహాసభవారు అదే తీర్మానములో మరొక విషయాన్ని తెలిపినారు. "ప్రజాపాఠశాలలకు సరిగా సహాయంకూడా చేయరు" ఇదికూడా నిజమైతే ప్రజలకు బళ్ళనుస్థాపించు ఉత్సాహమెట్లుండును. ఏబడినైనా స్థాపించితే అందు ౬ నెలలలోగా విద్యార్థు లెందరుచేరుదురుఅని చూడవచ్చును- అయినా మొదటిసంవత్సరము విద్యార్థులసంఖ్యను లెక్కపెట్టరాదు. వారు చూడవలసిన దేమనగా స్కూలుకు భర్నిచర్ పరిపూర్తిగా కలదా? స్కూలుకవసరమగుభూగోళపటాలు, బోర్డులు సైన్సు సామానులు పరిపూర్తిగాకలవా? స్కూలులో ఉపాధ్యాయులు అర్హులైనవారు నియమితులైనారా? ఈమూడింటిని చూచి తృప్తిపడినచో వెంట నేసహాయమియ్యవలెను. మరుసంవత్సరము స్కూలుబాగావృద్ధియైనచో సహాయమును పెంచవలెను. ప్రతిఖాన్గీబడికి ఒక ఆదర్శముండవలెను- ఒకఅవసరాన్ని అదిపూర్తిచేస్తున్నదా లేదా అని గమనించవలెను- ఇవి గమనించక పేషకీపుస్తకం ఇంగ్లీషులో ఎందుకు ఉర్దూలో ఎందుకులేదు అను చిల్లర విషయాలమీద పట్టింపు ఉండరాదు.

విద్యాశాఖలోని అధికారులకు విశాల దృష్టియుండవలెను. మతపక్షపాత మూ వంతయుక: అధికారుల కుమతశాఖలో కూడా స్థానముండ జాలదు. విద్యాశాఖలో ఉదారత, సమదృష్టి, సంస్కృతికల అధికారులే ఉండవలెను. విద్యాసంస్థలకు అందులో ప్రజావిద్యాసంస్థలకు ఎరివిగా అత్యుదారముగా ద్రవ్యసహాయంచేయవలెను. ప్రభుత్వము వారీవిధముగా చరించినచో ప్రజల యుత్సాహాన్ని యినుమడింపజేసిన వారగుదురు.

ఖాన్గీబళ్ళను "రికగ్నైజ్" చేయుటలో ఆలస్యం చేయరాదు అవి స్థాపించిన 3 నెలలలోగా చేయుటకై గట్టి ఆజ్ఞ ..........

### పురుషుల మరికినీటితీరం

యావదిరికి పై ఆత్మవరవిహాస్వామి ర్కోస్వ సందర్భమున నేను మద్యపాన నిరోధక సంఘమువంది ౨ర మొదలుకొని ౩౧ తేదీవరకు సభా మందిరములో మద్యమునకల్లు కలుగు నష్టకష్టములు బోధించితిని. నాలుగు సంవత్సరములనుండి నేను ప్రచారము చేయుచు ఉండగా యీసంవత్సరము ౧౫౦ కుండల కల్లు మిగిలినదని ప్రజలు చాటు పాడుచుండిరి. ఈగుట్టకు వచ్చే ప్రజలు వంగకులం తెలుసుకు. పే ముస్వాతి మంది కల్లు అగ్నువదోరుకలుండని వచ్చురారు. ఈగుట్టనైన నీటి సరులు చాలాకష్టముగా ఉన్నది ఈగుండము నావనీటితో నిండుకది గుట్టమీద బావి నీళ్ళు కుండము లోకి చేరుతవి నాకు డ్లతో చూడగా అందు అనేక కీటకములు దేవు. వచ్చిన ప్రజలు అందులో స్నానము చేస్తారు. ఇట్టినీరుకుతారు అదే తీర్థముగా తీసుకొంటారు యీ మూఢభక్తులు ఈ మురుగునీళ్ళలో మునిగితే ఎంత పవిత్రము కాగలరో యేమో,

జాకారెడ్డి

---

నిజాంరాష్ట్ర

### ఆంధ్ర సారస్వత పరిషత్తు

ద్వితీయ మహాసభ-ఓరుగల్లు
(౨౮, ౨౯, ౩౦, డిసెంబరు తేదీలలో)

---

అధ్యక్షమండలి

౧ శ్రీ లోకనంది శంకరనారాయణరావుగారు ఎం. ఏ. బి. ఎల్ పరిషత్తు అధ్యక్షులు

౨ ,, సురవరము ప్రతాపరెడ్డిగారు బి ఏ బి. ఎల్ గోలకొండ పత్రికాధిపతులు ద్వితీయమహాసభకు అధ్యక్షులు

౩ ,, రాజా బహద్దరు వెంకటరామారెడ్డిగారు ఓ. బి. ఇ. మహాసభా ప్రారంభకులు

౪ ,, ఉదయరాజు రాజేశ్వరరావుగారు బి ఏ. ఎల్ ఎల్ బి, దేశముఖుఆహ్వానసంఘాధ్యక్షులు

౫ ,, బూర్గుల రామకృష్ణారావు గారు బి. ఏ. బి ఎల్. స్వాగతోపన్యాసకులు

౬ ,, ఆదిరాజు వీరభద్రరావుగారు సారస్వత ప్రదర్శన-ప్రారంభకులు కార్యదర్శి-దేవులపల్లి రామానుజరావు గారు బి. ఏ

౭ ,, ఒద్దిరాజు సీతారామచంద్రరావుగారు సారస్వత శాఖాధ్యక్షులు (ఇనుగుర్తి) కార్యదర్శి విద్వాన్ పిల్లపాటి కృష్ణమూర్తిగారు (సికింద్రాబాదు) అధ్యక్షుల ఆగీకారము వ్రాయవలెను.

౮ ,, ఖండవల్లి బాలేందుశేఖరముగారు బి. ఏ. (ఆనర్సు) చరిత్ర శాఖాధ్యక్షులు కార్యదర్శి-శ్రీగడియారం రామకృష్ణశాస్త్రిగారు (అనంతపూరు)

౯ ,, ఇల్లందుల సీతారామారావు గారు ఎం. ఎస్సి విజ్ఞాన శాఖాధ్యక్షులు కార్యదర్శి-శ్రీ అనుముల్లి దత్తాత్రేయ శర్మగారు సికింద్రాబాదు

౧౦ ,, నునికట్ల పట్టాభి రామారావుగారు, దేశముఖు ఓరంగల్లు [కవిసమ్మేళనాధ్యక్షులు] కార్యదర్శి గార్లపాటి రాఘవరెడ్డిగారు

పై అధ్యక్షమండలియొక్క యాజమాన్యమున ద్వితీయ మహాసభ విజయవంతముగా జరుగగలదని ఆశించుచున్నాము,

బిరుదు వెంకటశేషయ్య
గౌ॥ కార్యదర్శి

---

సెలవు

శ్రీభగవానులైన [హిజ్ ఎక్సలెన్సీ] ప్రెసిడెంటు గారు హైదరాబాదు నగరానికి విజయంచేసినందున రెండు దినాలు సెలవు నగర కచ్చేరీలకు బళ్ళకు సెలవిచ్చినారు.

... ...

ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఇంగ్లీషు ప్రొఫెసర్ నగోకాలు అనే మహాశయుని నియమించినారు.

... ...

నవ్యంలో రేయుద్ధమైనపి డిఫెన్సెసిద్ధము చేయరాదని హైదరాబాదు ప్రభుత్వము శాసించినది

... ...

కూ మతువారుకాని విద్యాశాఖకియ్యవలెను- అట్లుచేసిననే విద్యావ్యాప్తి తొందరగా కలుగును- ఇప్పుడిప్పుడు ప్రజలలో ధనికులు విద్యాలయాలకై చాలా ఉదారముగా సహాయము చేయుచున్నారు- అట్టివారు బహుళమగునట్లు ప్రభుత్వమువారు తగిన వాతావరణము కల్పించవలెను.

## దేశీరాజులకల్లోలము

### వ్యవహారం బెడిసికొనది.

### కార్యవర్గం రాజీనామా

హిందూస్థాన్ లోకి ప్రభువుల రాజ్యాంగానికి గాను నరేంద్రమండలి అంటూ ఒకటి ౧౯౨౧ మొదటు బ్రిటిష్ సంస్థానాలతో పాటు ఉన్నమాట్లాడి. అది తోటివరకు కుంటుకుంటూ పనిచేస్తూవచ్చినది. ఈ మధ్య వ్యవహారం కుతింత బెడిసింది. ఒక సంవత్సరము నుండీ చిన్నచిన్న సంస్థానాలు పెద్దసంస్థానాలలో చేరిపోవలసిందని కొన్ని కొంటోదీలను చెప్పినారు. దానిపై కొంత ఆందోళన జరిగింది. వైస్రాయితో యీ విషయంలో సంప్రదింపులు జరుగగా వైస్రాయి బహద్దరుగారు గట్టి కఠిన గట్టిగా నిలబడినారట- అందుపై నరేంద్రమండలిలోని కార్యనిర్వాహక వర్గములో ఉండే ప్రభువు

లంతా తమ పదవులకు స్వస్తి చెప్పుకొన్నారని తెలియ వచ్చినది- ఈవర్గములోనే సాంవత్సరిక సభజరిగేదిగా ఉండింది ఆసభాపతి నిర్ణయ రహీతంగా భవిష్యత్తుకు వదలి వేయ బడినది- తల్లో అంతమించి బక్కకొంత పరిస్థితి బాగు తను వని అనుకొన్నారు- కాని అట్టి ఆశలు లేనట్లు ఘనత వహించిన వారంతా మాటామూల్లేకట్టింది ప్రయాణానికి సిద్ధమైనారు- కాని వైస్రాయిగారు వారికి విందిచ్చిన వారికందున ఆవిందు నారగించుటకై నిలిచినారు, ఆవిందు ముగిసిన వెంటనే తమ తమ రాజధానీ నగరాలకు వెంచేయుదురు

### జీతాలు ఇంకా హెచ్చినవి

హైదరాబాదు రాష్ట్రములో సర్కారీ జీతగాండ్లకు, నౌకర్లకు ఇదివరలో ఇస్తూవచ్చినయుద్ధభత్యం చాలదని ప్రభుత్వమువారు కక్కరింది మరల ౧౫౦ రూపాయలనుండి ౧౦౦౦ వరకుగల జీతంగాండ్లకా! ఇంకా పెంచ్లెయినవారికి నూటికి ౧౦ వంతు బరిగాండ్లకు ౫ వంతు జీతం హెచ్చించుటకేసినారు ఆచేయడంకూడా ఆజూరు నెలనుండి చేసినారు.

---

పాలు దొరుకట దుర్లభం పోతకే పావుసేరు పాలతో ముప్పావుసేరు నీరు కలిపి అమ్ముతారు పాలవాండ్రు దౌర్జన్యములో ఉమానుగ వ్యాపార దౌర్జన్యముంది- కొంటకాకరాదు ఇట్టిస్థితిలో పిల్లలకు పాలు దొరుకక ఆరోగ్యంచెడి రోగములా పస్తున్నవని ఇప్పటికాలా ఘోరమునని హైదరాబాదు మహిళలు కొందరు ఆందోళనము చేయుచుండిరి ప్రభుత్వము వారేదో ఒక ఏర్పాటుచేసేవారుగా ఉన్నారట-

...

### బలిఅటబలి!!
### కామరెడ్డి ప్రచారమట!!

మా స్వకీయ విలేఖరుడు వ్రాయుచున్నారు ఒక కాలకు దొరను ఒక రెడ్డిదొరను బలి పెట్టితే కాని మన కమ్యూనిస్టు ప్రచారం సాగదని ఒక కామరెడ్డి యాదగిరి గుట్టవద్ద జాతర కాలములో గతివారము కొందరికి బోధచేసినట్లు మాకు వ్రాసి యున్నారు ఆ వివరాలన్ని ప్రకటించదలంచి యుండలేదు కాని రయ్యత్ పత్రిక లోను ఆదేవార్తవచ్చియుండుటచేత ఇక దాచరికమెందుకు అని సూచన మాత్రముగా తెలుపుకొనుచున్నాము (గో, వ)

---

శ్రీ దేశోద్ధారక

### ఆంధ్ర భాషానిలయం

గౌతమీ ఆశ్రమం

కమునూరు (భద్రాచలం తాలు-)

"శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషానిలయం" కృషి నిర్వాహకులుకొన్ని కమునూరు గ్రామపొరుగు సమాశిత నిలయసభ్యులకు కోశాధ్యక్షులవద్ద భుంచబడిన నిత్యసామ్యము ఉంచబడినది గామిగతసామ్యము ఉండామయూపమున దు ౩౦౦లు పరాలమందు దయచేసి శ్రీదాదారు అప్పారావుగారు భరీదుచేసిన గ్రామ మధ్యస్థమైన "దాకాను" దు ౫౦౦ లు వారికోసం తీసుకొని శ్రీ తారణనామసంవత్సర మార్గశిరశుద్ధ అష్టమీ గురువారము ౧౦ గంటలకు శ్రీభాషానిలయ గృహప్రవేశము శేష రాజము లతో జరుప్రదముగా జరిపించియున్నారు.

శ్రీభాషానిలయ ఇకనుండి యే నాలుగైదు సంవత్సరములలో తనకీర్తి యావదాంధ్ర ప్రపంచమున విరజిమ్ము, ఎల్లరకూ ఆహ్లాదించ జేసెడు నదికర్మ నూలిపై; సర్వులకు పూర్తియుల్లకూడ లేక పంచపంచల నివసించి తనయందగణములనే గ్రంథము గొప్పమైనద్వయుక్త వయస్సు ౧౫సంవత్సరములు వచ్చునరికి గ్రామములలో ఆదరణము పొంది గృహస్థురాలై శ్రీ ప్రపంచమున తనకీర్తిని విరజిమ్మకలుచిన భవము చేయవా మున్ధి!!

మంత్రిప్రగడ వెంకటశేషగిరిరావు
కార్య్ర పోషకుడు

---

హైదరాబాదు నగరములో ప్రభుత్వమువారు వ్యవసాయ కళాశాలను స్థాపించు ఏర్పాట్లు చేయుచున్నారట అందుకై ౧౫ లక్షలు ఖర్చు పెట్టదలచియున్నారు.

## పట్నం పెదనాయన్నకు చావుతప్పింది

### సోల్జర్లు రైలునుండి పారవేసిరి

హిందూస్థానములో అనేక ప్రదేశాలలో ఈ ఆయిదేండ్లనుండి పెద్దపెద్ద కొన్యులు తిరిగిన మహా మహులకు హిందూస్థానీలకు రైళ్ళలో అవమాన పరిచినట్లు పలుమారు పత్రికలలో వార్తలువచ్చినవి. పత్రికలలో రానివార్తలెన్నోయేమో?

మొన్న శనివారమునాడుబొంబాయి లోకల్ రైయిళ్లో ఇట్టిదౌర్జన్యం మరొకటి జరిగింది. బొంబాయి కార్పొరేషను (పురపాలకసంఘము) లో సభ్యుడైన డాక్టరు టి. ఆర్ సర్యానే అనే ఆతడు [City father] బొంబాయి లోకలులో శాంతపరిస్థితి ప్రయాణముగుటను తెల్లితివ. చాలామంది వల్లెజ్వాలు ఖాళీగాకూడా ఉండేదమని దృష్టా తెల్లసోల్జర్లు మూడ్రెం దర్జాలలో ఉండినారు. డబ్బాలో డాక్టరుగారు కాలుపెట్టినారు, ఆంత లోనే రైలు కదలి పోతే ఉన్నది. సోల్జరు దురుసుమాటలతో ఆతని రైలునుండి అవతల మాగారయెత్తి బయటకు పారవేసినారు ఆతనిఅదృష్టం కాలాగుదిత్తినందుకు అతనికి చెప్పుకోదగిన గాయాలు

తగులలేదు బాధుతప్పినమ్మలొట్టప్పుకొని తిరిగి రైలుకుతీసుకున్నా రా అని బట్టలు దులుపుకొని స్టేషను మాస్టరుగారు చూచినారు వీరి దౌర్జన్యము నాకు న్యాయము ప్రసాదించండి నాకు రైలులో చోటు చూపించండి అని అడిగినారు స్టేషను మాస్టరుగారు అయ్యో పాపం నీకెట్టి దుఃఖం వచ్చె దయ్యా నీయనుకూలం ఉండేకాలేదు అంతటితో సంతోషపడు ఈసోల్జరు సర్వశక్తి స్వతంత్రులు మాచేతి సాగదయ్యా అనిరి. డాక్టరు మరుచి వెంటనే వెళ్ళిపోయిన దీనిని న్యాయము చేసి వెళ్ళిపోయిన పురపాలక సభ్యుడు తన యుండకపోవడం కనుసంనరుల్యులతో తెలుపుకున్నారు కార్పొరేషను అధ్యక్షులకు నాగిం దొరగారు అగపరాదరకుటై ఈ విషయంలో ప్రభుత్వముతో వ్యవహారం చేయవలెనని తన కార్పొరేషనులో ఒక నిరసన తీర్మానమును అంగీకరించినారు

# కామరేడ్లతో కలసేరు! జాగ్రత్త!!

## గాంధిగారి హితోపదేశము

అహమ్మదాబాదునుండిటి కాంగ్రెసువర్కర్లు గాంధీగారి అభిప్రాయాన్ని కోరగా వారిట్లు జవాబిచ్చినారు

ఏసంఘములో కామరేడ్లు (కమ్యూనిస్టులు) బలంగా బలిసి యుంటారో ఆసంఘములో కాంగ్రెసువారు పాల్గొనరాదు

దేశనాయకులను అరెస్టు చేసినదినం ప్రతినెల నవ తేదీనాడు మద్రాసులో విద్యార్థులు చేయు విషయములో కాంగ్రెసువారు ఆగష్టు నెలనాటి యుద్యమాన్ని ప్రారంభించినవారు కారనియు ఆయుధ ఏది యేట్లున్నా స్వాతంత్ర్యము లభించే వరకు ఉద్యమము సాగుచునే యుండునవియు విద్యార్థులకు గాంధీగారు తెలిపినారు

---

## రైతులకే స్వరాజ్యములో పలుకుబడి
### గాంధిగారి వివరణ

ప్రొఫెసర్ యన్. జీ. రంగాగారు రెండు నెలలనుండి సేవాగ్రామములో గాంధీగారితో మాట్లాడుచుండిరి. అనుభావ ఫలితాలను వారు పత్రికలతో ఈ విధముగా ప్రకటించినారు గాంధీగారిట్లన్నారు—

రష్యాలో కిసానులగతి యెట్లు పరిణమించినో నాకు తెలియదు హిందూస్థానంలో మాత్రము అహింసా మూలమున మనకు స్వరాజ్యం వస్తే అందు రాజకీయములందుకూడా ఇతర విషయములోకూడా రైతులదే పైచేయిగా ఉండును మంచి కాలములో జమీందారీ పద్ధతి తొలగిపోవును. రైతులకు భూమిపై అధికారముండును—

కాంగ్రెసు కిసాన్ సభ్యులు ప్రజారాజ్యమును స్థాపించుటకై పాటుపడుచుండును—

## శ్రీ నిజాంరాష్ట్రీ సారస్వత పరిషత్తు

౧౯౪౪ వ సం॥ డిసెంబరు నెల శుక్ర శనివారములలో ఓరుగల్లున జరుగనున్న నిజాంరాష్ట్రీసారస్వత సమితి వార్షికోత్సవ సందర్భమున సారస్వత ప్రదర్శన కార్యయొకటి యేర్పాటు గావింపబడినది. ఆసభాప్రారంభకులు శ్రీఆదిరాజువీరభద్రరావుగారు, కావున తెలంగాణమునందలి రచయితలు, గ్రంథమాలలు, మొ. గ్రంథప్రచురణసమితులను ముద్రిత లిఖిత పత్రికాధిపతులను మా తలను ముద్రితరచనలను పత్రికలను ౨౦డిసెంబరులోగాయీ క్రిందివిలాసమునకు పంపి మాయుద్యమమును జయప్రద మొనరింప ప్రార్థితులు

కార్యదర్శి సారస్వత ప్రదర్శనము
C/o డి. వి. వెంకటాచలపతి రావుగారు
మొల్లమ్మబజారు వరంగల్

---

## క్రిష్ణానిసాత్ హేర్ ఆయిల్

రిజిష్టరు నెం. ౨౫౨.

ఈ తైలము నుపయోగించిన పెదకునకు శక్తి, కండ్లకు చలువ కలిగించి శిరశూలము, వెంట్రుకలురాలుట, తెల్లవెంట్రుకలు [ అనగా బట్టతల, చుండు మొదలగు దుర్లక్షణములను పోగొట్టి వెంట్రుకలు మృదువుగను గుబ్బగను, ఆకర్షణీయముగా పెరుగుటకువకరించును.] ఈ తైలము ప్రత్యేకముగా బట్టతలగలవారు కూడా వాడినచో ఒక నెలలోపల వెంట్రుకలు ఆకర్షణీయముగా వచ్చును. ఈ తైల లేపనము నవయస మించినవారు కూడా నవయవ్వనులవలె కనబడుదురు.

క్రిష్ణాఅండ్ బద్రర్సు ఈసామియాబజారు. హైదరాబాదు దక్కన్

---

# రెండవ వారము
### హైదరాబాదులో మొదటిసారి
### శ్రీరేణుకావారి ఉత్తమ సాంఘిక చిత్రము
# భాగ్యలక్ష్మి

ఇదివరకల్లాపురుష ఒక స్త్రీని మొదల్ప్రేమించడం కారణాంతరాలచేత ఆమెనుగాక మరొక పిల్లను పెండ్లిచేసుకోవటం మొదటి స్త్రీ జీవితముభగ్నముకావటములోగా చిత్రాలలోచూచాము ఈ చిత్రములో కథ ఉల్టాతిరిగి ది ఈ అవస్థంలో మగవాడి కంట కట్టాడుకథారచయిత చూచి తీరాల్సిన చిత్రము.

నటీనటులు నాగయ్య, మాలతి, కమల, కృష్ణన్, మహరం వగైరా వగైరాలు

# ఆర్గోస పిక్చర్స్

[illegible] 3-50 [illegible] 10 [illegible]
[illegible] 0-[illegible] 0-[illegible]
0-8 0 సోఫా 1-0-0

---

భోజనము

# సౌందర్యానికి పట్టుకొమ్మ

కేశోజములు ఆకర్షణీయమూ కాకేరియెల అంతసాగసైన మాత్రమైనను పెరిగిపోవును అనగా కేశోజములకు నారోగ్యమిచ్చుచునూ, ఆకర్షణీయముగాను వుంచుట ప్రథమకర్తవ్యముగ భావించు తెలివిగల యువతీమణులు, బహుప్రఖ్యాతి చెందు భారత్ కార్మస్యూటికల్ కంపెనీ తయారు చేయబడినటిటి అతిస్వచ్ఛమైనదనియు, ప్రత్యేకతతో పెంపొంది అయిన తలనూనె అన్ని అమ్మకము తమసహజసౌందర్యాన్ని దినదినమభివృద్ధి చేయుటకై ముకుల్ నువాడుచున్నారు

# ముకుల్
అద్భుతమైన తలనూనె

---

# ఇదే బాలుడు ఆరునెలలక్రితం

కొమ్మలో కాయలు లివర్ (తండ్రి కిల్లి కొమ్మలో బల్లి ముగ్గలి) [illegible] ప్రాణాపాయస్థితి [illegible] "లివర్ క్యూర్" [illegible] [illegible] సంవత్సరములకి [illegible] ప్రసిద్ధిగాంచినది.

# జన్నిగారి లివర్ క్యూర్

అన్ని చోట్ల అమ్మబడును.
ఐ. వెంకటరమణయ్య & సన్స్.
మైలాపూరు, మద్రాసు.
హెడ్ ఆఫీసు: కుంభకోణం. బ్రాంచీలు:- కలకత్తా, బొంబాయి, బెంగుళూరు, తిరుచినాపల్లి, ఢిల్లీ.

---

# గర్భనిరోధిని

స్త్రీలకు గర్భం రాకుండా [illegible] 1,2 [illegible] 3,4 సంవత్సరాలకు రూ 10 [illegible] 0-12 0 [illegible] 0

# [illegible]

[illegible] స్త్రీల [illegible] 10 [illegible] 0 12 0

డాక్టర్ [illegible] మెడికల్ హాల్
2[illegible] హైదరాబాదు (దక్కన్)

---

# నగలకోసం అదివో నగలకు మందుల నిర్వహణ

---

# వైద్యుడు

లేనపు డెవరు సహాయపడుదురు?

## కుటుంబరక్షణి

వివిధములగు ఇరువది ఔషధములుగల

### సంజీవనీ పేటిక!

జలుబు, జ్వరము,అజీర్ణము, మలబద్ధము, పిల్లల మొగుల్ల రోగము, దగ్గు, శ్వాస, మొదలగు ఉపద్రవములకు కావలసిన ఔషధములిందు కలవు. వాని ఉపయోగమును దెలుపు పుస్తకముగూడా దీని వెంటనుండును.

వెల పోస్టేజిగాక రు. ౧౨-౦-౦

శాస్త్రీయములగు సమస్త ఔషధములు
ఆసవారిష్టములు మా వద్ద సిద్ధమగును,

ఏజంట్లు కావలెను

# వాసుదేవ ఆయుర్వేద ఫార్మసి
లిమిటెడు;
సుల్తానుబజారు, హైదరాబాదు-దక్కన్

---

## ది హైదరాబాదు కోఆపరేటివ్ డొమినియన్ బ్యాంక్ లిమిటెడు

(స్థాపితము మార్చి౧౯౪౨)

కార్యాలయము: షాహారాఉన్నిసా హైదరాబాదుదక్కన్
టెలిఫోన్ ౨౨౬౦

అధునాతనమైన బ్యాంకు వ్యాపారములన్ని, ఎక్స్ఛేంజి అగ్ని చోర భయములేని అరలయందు వస్తువులను భద్రపరచుట మొదలైన పనులు చేయబడును.

ఈ క్రింది స్థలములకు డ్రాఫ్టులుయివ్వబడి అక్కడినుండి హుండీలు వసూలు చేయబడును

| బ్రిటిషు ఇండియా— | | హైదరాబాదురాష్ట్రము— |
|---|---|---|
| బెంగళూరు | నెల్లూరు | భోనగిరి |
| బొంబాయి | మదనపల్లె | గుల్బర్గా |
| కలకత్తా | సేలం | జాల్నా |
| రాంచి | తంజావూర్ | కొప్పల్ |
| లాహోర్ | తిరుచనపల్లి | నాందేడ్ |
| మదరాస్ | తిరువళ్ళూరు | నిజామాబాదు |
| నాగపూర్ | వేలూరు | పర్భని |
| పాట్నా | విశాఖపట్టణం | రాయచూర్ |
| త్రివేంద్రం | ధార్వార్ | ఔరంగాబాదు |
| అనంతపూర్ | గదగ్ | |
| ఒరంపురం | నాగపట్టణం | హైదరాబాదు (సిటీ) |
| బెజవాడ | కుంభకోణం | నాంపల్లి ( ,, ) |
| కాకినాడ | పేటసెట్ | మీర్ ఆలం మండి ( ,, ) |
| చిత్తూర్ | హుబ్లి | ఆబిడ్స్ ( ,, ) |
| కోయంబత్తూర్ | నాసిక్ | పత్తర్ ( ,, ) |
| కడలూరు | బాలాఘాట్ (సి.పి) | బాడా ( ,, ) |
| వార్ధా | చిందవాడ (సి. పి) | బట్టా ( ,, ) |
| రాజమండ్రి | మాండ్లా (సి .పి) | |
| కడలూర్ యన్, టి. | భాండార్ (సి. పి) | |
| డిండిగల్ | దర్యాపూర్ (సి)పి. | |

యింక యితరవివరములకొరకు మీరు ఈక్రింది వారికివ్రాసి కనుగొనవచ్చును

కె.యల్.వి.అయ్యర్
మేనేజరు

---

KhanandSons

# గృహిణులందరికి మంచి వార్త

నొఫో — వివిధరీతులగా భోజనాలయమునకు సమకూర్చునది

యింక విసు నక్కరలేదు — [illegible] రుచివంతములగు వస్తువులను మీపిల్లలు కోసంగునది

యింటి యజమానునకును యతని స్నేహితుల

యింక దంప నక్కరలేదు — కును కావలసిన తీపి పదార్థములను సమకూర్చునది
మీయింటికి కావలసిన ప్రతివస్తువును సిద్ధపరచును

ఊరగాయ మొదలు జామ్ వరకు

నొఫో — మీకు కావలసిన వస్తువులను పొందుటకు మోజంజాహిమార్కెటు గుల్జార్ హౌజు, నాంపల్లి వద్దనున్న మా ప్రదర్శనాలయములకు రావలెను లేకున్నా యొకకార్డు వ్రాసి ఒక ఉత్తరము

# నేషనల్ ఫుడ్ప్రాడక్ట్సు లిమిటెడు
హైదరాబాదు దక్కన్

చందా వివరాలు
సంవత్సరముచందా ... రూపాయలు
ఆరు నెలలకు " "
బ్రిటిష్ఇండియాకుచందా ౭ శల్లారు రూ.
విడి ప్రతిక ౦-౧-౮
పాత ప్రతిక వెల ప్రత్యేకము

# గోలకొండపత్రిక
Golkonda Patrika

Vol. 19 — No. 6? Published on every Monday and Thursday Hyderabad-Dn.

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISEMENT

1—12—1944


# ప్రకటన

శ్రీ నిజాం ప్రభుత్వ సరఫరా శాఖవారు ఈ క్రింది ప్రకటనము గావించుచున్నారు:-

"బొంబాయి లెవీపద్ధతి శ్రీనిజాం రాజ్యములో ప్రవేశపెట్టలేదని కొన్ని స్థానిక సంస్థలు అసంతృప్తి వహించినట్లు తెలియుచున్నది.

బొంబాయి పద్ధతిననుసరించి వ్యవసాయభూమిగల ప్రతిఆసామియు ప్రభుత్వమువారిచే నిర్ణయింపబడిన ధరలకు ఇందుకై తయారు చేయబడిన షెడ్యూళ్ళ ప్రకారము ప్రభుత్వమునకు పప్పుదినుసులు అమ్మవలెను. ఈ షెడ్యూళ్లు నూటికి మించియున్నవి. ఆఆసామి వశములో ఉన్న సమస్త వ్యవసాయభూమికిగలభూమి పన్నుపై ఈలెక్క వేయబడినది. తాలూకాలో పన్ను చెల్లించుచున్న భూములో ఆహారధాన్యములు పండించుచున్న భూమియొక్క సంబంధ సామ్యము, భూసారముయొక్క భేదములు, వివిధబందోబస్తు ప్రాంతములో నారా భేదము లున్నను వాటిపై ఇదిఆధారపడియుండును. ౨౦. ౫వ ఋగుల పంటకు సరి పడుధారాలకు అంతేకతక్కువ ధారాలకు దారానుబట్టి లెవీ హెచ్చింపబడును. లెవీపరిమాణము అనవారీన్నిబట్టి నిర్ణయింపబడును భూమి సాగుచేయుచున్న రైతుభూస్వామికాక రైతుభూస్వామికి పంటలో పాలుఇచ్చుచున్నవారైనచో, భూమిస్వామియు, రైతుకూడ భూస్వాములుగనే పరిగణింపబడుదురు, స్వయముగా వ్యవసాయముచేయని భూస్వామి రైతుకంటె ఎక్కువ లెవీఇవ్వవలెను.

నాల్గునెలల క్రిందట పర్భనీలో ఒక బహిరంగ సభయందు వన్యసించుచు గా, వ్యవసాయ శాఖ మంత్రులు ఈపద్ధతిని మనరాష్ట్రమున ప్రవేశపెట్టుటయందు కల ఇబ్బందులను వివరించుచు, ప్రాయోగికముగ కొన్ని మార్పులతో ఉస్మానాబాద్,బీదు, ఔరంగాబాదు జిల్లాలలో దీనిని ప్రవేశపెట్టు విషయము ఆలోచించుచున్నారని చెప్పిరి. తప్పక ప్రవేశపెట్టబడునని వాగ్దానమియలేదు. దాని ప్రకారము ప్రభుత్వమువారు ఈవిషయంబాగుగ ఆలోచించిరి. మన జిల్లాలో బొంబాయి పద్ధతి ప్రవేశపెట్టుట సాధ్యముకాదనియు, ఇక్కడ పరిస్థితులిందు కను కూలముగ లేవనియు, దీనివల్లరైతులకును వర్తకులకును కూడ ఇబ్బందియే యనియు తేలెను. దీనికికారణము లీ క్రింద సంక్షిప్తముగ బొందుపరుపబడినవి:-

౧ భూసారమును నిర్ణయించుటకు ధారారేటు ప్రమాణము కాజాలదు. ఎందుకన ఈ రేట్లు ఇతర ఆర్థికాంశములను దృష్టిలో నుంచుకొని నిర్ణయింపబడినవి. ఉదాహరణమునకు బీదుజిల్లా యందలి మంజ్లేగాంవ్ తాలూకా పర్భనీజిల్లా యందలి ప్రతి తాలూకా కలనెను ఔరంగాబాదు జిల్లాలోని అంబర్ తాలూకా కంటెను ఎక్కువ ఫలవంతమైనప్పటికీ ఈ రెండు తాలూకాలోకంటె ఇక్కడ ధారాలు ఎక్కువగా ఉన్నవి

౨ బొంబాయి స్కీము ప్రకారము అనేక షెడ్యూళ్ళు తయారుచేయవలసి యున్నవి. మొదటి ధారాలను బట్టియు, తర్వాత అనావారిని బట్టియు షెడ్యూళ్ళు తయారుచేయ వలసివచ్చును ఈలెక్కలు సరిగా తేల్చుట ఇక్కడ పటేలు పట్వారీలకు సాధ్యముకాదని.

౩ ప్రభుత్వమువారి ప్రస్తుత లెవీపద్ధతికంటె బొంబాయిపద్ధతిలో ఎక్కువ ధాన్యమివ్వవలసి వచ్చును. దీనివల్లరైతుకు, వర్తకునకు కూడ నష్టమే.

౪ బొంబాయి పద్ధతిలో ప్రభుత్వమునకు కొనుబడి గుత్త లభించును. ఒక గ్రామమునుండి మరొక గ్రామమునకు సైతము ఆహారధాన్యముల రాకపోకలు కంట్రోలు చేయబడును. దీనివల్ల చిల్లర వర్తకుల జీవనాధారము పోవును.

౫ బొంబాయి పద్ధతి ననుసరించి ప్రభుత్వమువారే గ్రామములందును పట్టణములందును ఆహారధాన్యముల పంపకము చేయవలసివచ్చును. దీనివల్ల ఖర్చు హెచ్చును. దేశమంతయు సరఫరా ఏర్పాటు చేయుట సాధ్యముకాదు అవసరమును లేదు

౬ కేంద్ర ఆహారసలహా సంఘపు ఉద్యోగేతర సభ్యులు బొంబాయి పద్ధతితో ప్రయోగము చేయుటను ఒప్పుకొనలేరి. ఇదికొదువ ప్రాంతము లకేకాని హైదరాబాదుకు సరిపడదనియు, మన గ్రామోద్యోగులు ఈపనిచేయ జాలరనియు అభిప్రాయపడిరి.

౭ మనరైతులుమన గ్రామోద్యోగులు కూడ ఈపద్ధతికి అలవడిరి. ఈపద్ధతియందు మార్పుతారు మారు నకును అంచగొండి తనమునకు కారణము కావచ్చును అంతేకాక మనపద్ధతి కఠినమైనదికాదు. రాగులు మున్నగువాటి విషయములో ఫలసాయములో ౫వభాగమును, ధాన్యము విషయములో ౪వభాగమును మాత్రమే వసూలు చేయబడుచున్నవి. మిగిలినది రైతుకువిత్తనమునకును, తిండికిని, మామూలుగా అమ్ముకొనుటకును విడిచి పెట్టబడుచున్నవి. పదిఎకరములకు తక్కువ మెట్టభూమిని పండించురైతుల కడనుండి వసూలు చేయబడు దానిలో సగముమాత్రమే వసూలు చేయబడును. హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషన్ కాని కోఆపరేటివు సొసైటీలుకాని రైతులు సంతోషముగ అమ్మినధాన్యమునే కొందురు. ఆరణాల కంటే తక్కువపంట పండిన వారికిలెవీ రేటులో సగమే వసూలుచేయబడును. మూడణాల కంటే తక్కువ పండినవారికి లెవీమాఫీ యివ్వబడినది.

ఈవివరముల వల్లమనరైతుకు బొంబాయిపద్ధతికంటె ఇక్కడి పద్ధతియే లాభకరమైనదని స్పష్టపడినది.

లెవీఆర్డరు అనులుసరిగా జరుగుట గ్రామకమిటీలయందు ఉద్యోగేతరులను ఎక్కువగా తీసుకొనవలెననియు, ప్రత్యేకముగ రైతులను చేర్చుకోవలెనని యు కేవలముపటేలు పట్వారీలతో కమిటీలను నింపవద్దనియు తాలూక్దారులకు ఆదేశింపబడినది.

లెవీధాన్యము పూర్తిగ వసూలైనంతవరకు అగనక్కరలేదనియు, ఏనంతమటుకు ఎప్పటికప్పుడు సమీపముననున్న గోదాముకు పంపవలెననియు గ్రామ కమిటీలకు ఆజ్ఞాపింపబడెను- వెంటనేధర ఇవ్వబడును. దీనివల్ల వెంటనే డబ్బు ఇవ్వబడుటయేకాక, బండ్లుమున్నగు వాటిపైఒత్తిడికూడా తగ్గును రైతులు ధాన్యమును బాగుచేసి ఇచ్చినచో లెవీధరలలో కోతలుజరుగుచున్నవను ఫిర్యాదులు పోవును. సరుకులో ఉన్నక ల్తీనిబట్టినరుకు ధరకట్టవలసివచ్చు అవసరముపోవును. ఈధరలు రైతులకు సమ్మతముకానిచో వారు తమ తాలూకా తహసీలు దార్లకు చెప్పుకోవచ్చును.

౧౩౫౪ఫ. లోగోదాముల సంఖ్య హెచ్చింపబడును ప్రత్యేకముగ కొదువ ప్రాంతములలో గోదాములు హెచ్చింపబడును. అవసరము వచ్చిన మొదల గ్రామములకు ఆహారసరఫరా చేయుటకు ఈగోదాములు గ్రామప్రాంతములందే కట్టబడును. యుద్ధానంతరమీగోదాములు సహకార ధాన్యపు బ్యాంకుల అవసరములకు సరిపోవును.

రైతులు కానివారికి ఆహారధాన్యముల సరఫరా సహకార సంఘముల ద్వారా జరుగును. ఈసంఘములు వద్ద రైతులనుండి కొని రైతులు కానివారికి అమ్మును. దానికైపరపతి సంఘములకుకొంతకమీషన్ ఇవ్వబడును. ఈవిధముగ వచ్చు లాభములు సభ్యులైన రైతులకు తిరిగిఇచ్చి వేయబడును.

హైదరాబాదు కమర్షియల్ కార్పొరేషన్ వారు కొనుధాన్యములకు ప్రతిఫలములన్నీ ప్రభుత్వ ఖజానాలలోను ఇవ్వబడును. ఒకేసారి ౧౦౦పల్లాలకుఎక్కువకాని సరుకుకు తహసీల్దారు వెంటనేసొమ్ము చెల్లించును. కొనుబడిధరమార్కెటు ధరకు గాని ప్రభుత్వము నిర్ణయించిన గరిష్ఠధరకుగాని తక్కువ ఉండదు. లెవీధరలు రబ్బీతాబీ పటాకిచ్చినంతే ఉండును. అనాగాగత సంవత్సరము జొన్నలు బాజ్రా,రాగులు మున్నగు వాటికివ్వబడిన ఖరీఫ్ధరల కంటెపల్లాకు ౪ ౮ లు ఎక్కువ గతసంవత్సరము ధాన్యము యొక్క అబీధరల కంటెపల్లాకురు. ౫ ౮-౦, ఎక్కువ.

ఖాల్సేతర ప్రాంతములలో ఆహారధాన్యములు కూడబెట్టబడుచుండుటచే ఆహారధాన్యము రాకపోకలపై నిగరానీఉండును అధికారము తాలూక్దారులకివ్వబడినది. ఖాల్సాప్రాంతమునుండి ఖాల్సేతర ప్రాంతమునకు ఆహార ధాన్యము తీసికొనిపోవుటకు పర్మిట్ అవసరము.

---

# వేలము

సికింద్రాబాదు జనరల్బజారులో వున్న ౩ పక్కా రెండతస్తుల మడిగెలు ౧౪౧౦, ౧౪౧౧, ౧౪౧౨ నెంబరులు గల మడిగె వొకటింటికి ౫౦ రూపాయిలు కిరాయవస్తూయున్నది. యింకా రెండుమడిగెలు ౧౨౫౪ నెంబరుగల మడిగె వొకటింటికి నెలకు ౩౫ రూపాయిలు కిరాయ వచ్చేటటువంటిమడిగెలు గురువారము ౧౪ డిసెంబరు ౧౯౪౪ (౧౧బహమన్ ౧౩౫౪ఫ) తారీఖున ౫ గంటలనుండి వేలము వెయ్యబడును యీమడిగెలు కె. బి. రామన్న అండు సన్సు దుకాణము యెదురుగానున్న మన్నసాని రాజీరు బ్యాంకరు ఎదురుగావున్నవి.

వజీరు సుల్తాన్ అండు సన్సు

## జపానుపై అమెరికా విమాన దాడి

ఇంతవరకు ఈ ౧౦ దినాలలో జపాను ముఖ్య పట్టణమగు టోకియోపై అమెరికా విమానాలు అనేకమారులు విమానదాడులు చేసి బాంబులు వేసి వచ్చినవి- ఈ దాడులలో జపాను వారు నిర్మించిన విమాన పరిశ్రమాలయం [illegible] దానిని ధ్వంసము చేసినారని అమెరికావారు చెప్పుకొంటున్నారు.

## తుపాకిచూపి ఆర్జించుట

పఠాన్ వాని కార్యం

ధుళియాజిల్లాలో ఒక పఠానువాడు పల్లెవారికి తుపాకి కత్తిని చూపి [illegible] పల్లెప్రజలను బెదిరించి ద్రవ్యమును లాగుకొనుచున్నాడు. ఒక గ్రామములో పల్లెజనులు తిరుగబడి [illegible] పోలీసు వారు పట్టుకొని కోర్టులో చాలాను [illegible] న్యాయమూర్తి విచారించి వానికి [illegible] శిక్ష యిచ్చినాడు

## శ్రీ వైష్ణవ విద్యార్థి సంఘము వరంగల్

శ్రీ తారణ సంవత్సర మార్గశిర ౧౪ బుధవారం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయమందు శ్రీమాన్ వేదాంత వాచస్పతి ఉపన్యాస సామ్రాట్టు మహావిద్వాన్ రామయోగి సేనాపతి నరసింహాచార్యులుగారి అధ్యక్షతలో శ్రీమాన్ వెంకటప్పలాచార్యులుగారి హార్మోనియము శ్రీమాన్ వెంకటాచార్యులుగారి గానసభ శ్రీమాన్ [illegible] వరదాచార్యులుగారి కవితాగానము శ్రీమాన్ [illegible]చార్యులు గారు శ్రీమాన్ [illegible]చార్యులు గారు "విద్యార్థిధర్మము గూర్చియు [illegible] గీతాతత్వము గురించి ఉపన్యసించిరి సుమారు [౬౦౦] జనము సభకు వచ్చిరి

శ్రీ రంగాచార్యులు

## మన రంగనాథం స్తోత్రపాఠం

హిందూస్థానంనుండి హైకమీషనర్ అనే హోదాతో లండనులో నివసిస్తూ విభ్రాజమానులుగా [illegible] సర్ రామస్వామి రంగనాథం అనే [illegible] ఒక సభలో మాట్లాడుతూ [illegible] బ్రిటిషు వారి [illegible] ఇంగ్లీషువారి పాలన మాకు చాలా [illegible] లండనులో [illegible] సంతోషంగా [illegible] అని చెప్పినాడు [illegible] లార్డు హైలీ [illegible] ఇంగ్లీషువారు ఇట్లున్నారు; హిందూస్థానీ [illegible] పోరాడుతున్నారు తమ జాతీయతను నిలబెట్టుకొంటున్నారు తమ ప్రాచీన [illegible] గొప్పజాతిగా నుండగోరుచున్నారు అట్టివారిని గులాములనుగా [illegible] తప్పు అని అన్నాడు